Andhra Jyothy

DT 08/07/18.



- మెట్రో కారిడార్-1లో ప్రత్యేక ఆకర్షణగా మలక్‌పేట స్టేషన్
- మలక్‌పేట ఆర్‌యూబీ నుంచి వాహనాల రాకపోకలు
- కింది నుంచి వాహనాలు.. పైన రెండు లైన్లలో రైళ్లు

# ఒకేచోట ముచ్చటగా మూడు మార్గాలు

మలక్‌పేటలో రైల్వే ట్రాక్ పైనుంచి మెట్రో రైలు మార్గం



**చాదర్‌ఘాట్, జూలై 7(ఆంధ్రజ్యోతి):** మెట్రో కారిడార్-1లో ఈ నెలాఖరు వరకు రైళ్ల రాకపోకలు ప్రారంభంకానుండగా, ఈ మార్గంలోని మలక్‌పేట మెట్రో స్టేషన్ ఏరియా ప్రత్యేకంగా నిలవనుంది. ఈ కారిడార్ పరిధిలో మియాపూర్ నుంచి ఎల్‌బీనగర్ వరకు 29 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాన్ని నిర్మించగా, ఇప్పటికే మియాపూర్ నుంచి అమీర్‌పేట వరకు 13కి.మీ మేర రైళ్లు నడుస్తున్నాయి. అమీర్‌పేట నుంచి ఎల్‌బీనగర్ వరకు మెట్రో ట్రయల్ రన్స్ నిర్వహిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే చాదర్‌ఘట్ ప్రాంతంలోని మలక్‌పేట-చాదర్‌ఘాట్ రూట్‌లో రాకపోకలకు మలక్‌పేట ఆర్‌యూబీ(రైల్వే అండర్ బ్రిడ్జి) రోడ్డే దిక్కు. తెల్లవారుజాము నుంచి

## మెట్రో లైట్స్

అర్ధరాత్రి వరకు దిల్‌సుఖ్‌నగర్, హయత్‌నగర్-1, 2, మిధాని, బండ్లగూడ, మియాపూర్, జీడిమెట్ల, కూకట్‌పల్లి, బీహెచ్‌ఇఎల్ డిపోలకు చెందిన 300కకిపైగా ఆర్టీసీ బస్సులు 1,200ట్రిప్పులను ఈ మార్గంలో తిప్పుతున్నాయి. మలక్‌పేట రైల్వే స్టేషన్‌కు ఎదురుగా ఉన్న రోడ్డుమీది నుంచి వాహనాలు వెళ్తుండగా, పైనున్న ట్రాక్ మీదుగా ఎంఎంటీఎస్ రైళ్లు నడుస్తున్నాయి. ఫలక్‌నామా నుంచి లింగంపల్లికి 28 ట్రిప్పులు, ఇటు లింగపల్లి నుంచి ఫలక్‌నామాకు 29 ట్రిప్పులు, ఫలక్‌నామా నుంచి నాంపల్లికి 4ట్రిప్పులు, 9ప్యాసింజర్ రైళ్లు, ఒక ఎక్స్‌ప్రెస్ రైలు మలక్‌పేట రైల్వే స్టేషన్‌లో ఆగి వెళ్తున్నాయి. నిత్యం దాదాపు 7వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండడంతో ఉదయం నాలుగున్నర గంటల నుంచి అర్ధరాత్రి 11గంటల వరకు ఈ ప్రాంతం సందడిగా కనిపిస్తుంది. వీటికి తోడుగా మలక్‌పేట రైల్వే ట్రాక్ పైనుంచి ఈ నెలాఖరు నుంచి మరో వరుసలో పరుగులు తీయనున్న మెట్రో రైలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ఇలా ఒకే చోట మూడు మార్గాల్లో ప్రయాణీకులు రాకపోకలు సాగించే దృశ్యం ప్రయాణీకులకు కొత్త అనుభూతిని కలిగించనుంది.